మమత - మనుగడ

కె.ఎ.ఎల్.ఎస్.దేవి

'ఏమండీ, ఏమన్నట్లే! యిందాకట్నించీ పిలుస్తుంటే వినబడదా, ఏవిటండీ!' పైటకొంగుకు చేతుల్లు తుడుచుకుంటూ వచ్చింది మీనాక్షి.

'ఆ! ఏవిటీ,' అంటూ దిద్దుతూన్న పేపరు ప్రక్కనపెట్టి, తలెత్తారు రామ శర్మగారు.

'ఇప్పటికైనా పలికారు. సరేగానీ, ఈ పూటకింక భోంచేస్తారా? టైమెంత యిందో తెలుసా?' ప్రక్కనేవున్న మంచం మీద కూర్చుంటూ అంది మీనాక్షి.

'ఏంటైందేమిటి? వస్తున్నాలేగా? ఇదుగో యింకో అయిదు పేపర్లు. దిద్దే గానే లేస్తాను.' అంటూ కళ్ళజోడు వోసారి తుడిచి తగిలించుకుని, తిరిగి పేపర్లు దిద్దడంలో మునిగిపోయారు శర్మగారు.

'ప్రొద్దున్న కాఫీతాగిన మనిషి, యింత వరకూ భోజనానికి లేవలేదు', ఆయనవైపే వోక్షణం చూచి, ఏమిటో యీ మనిషి అన్నట్టు వో నిట్టూర్పు విడిచింది మీనాక్షి. ఔనుమరి! యిన్నేళ్ళుగా కాపరం చేస్తున్నా ఆయన్ని అర్థంచేసుకోలేకపోతోంది ఆవిడ.

'ఎప్పుడూ స్కూలూ, పిల్లలూ వుంటే చాలీయనకి. కనీసం ఆదివారమైనా రెస్టు తీసుకోరు. పేపర్లు దిద్దుకోవడమో, లేక పోతే ఏ పిల్లాడోవచ్చి యిది అర్థంకాలేదు మాస్టారూ—అంటే వాడికి విడమరచి తలకెక్కేట్టు చెప్పడమో, అదీ లేకపోతే, స్కూల్ లైబ్రరీలో పిల్లలకి అవసరమైన పుస్తకాలు యింకా ఉండాలంటూ ఆవిషయం మాట్లాడ్డానికి ప్రసిడెంటుగారింటికి వెళ్ళడమో ఏదో ఒకటి. అంతేగాని, యింటి విషయాలు పట్టించుకోవాలని ఏమాత్రం ఉండదు. పైగా యీ టీచరుద్యోగమే ఘనమైందనీ, అది దొరకడం అదృష్టమనీ, ఆయన అభిప్రాయం. ఏమిటో, జిహ్వకో రుచీ, పుర్రెకో బుద్ధీ. ఒకరు చెప్తే వింటారా? ఆయనిష్టమే ఆయన్ది. ఏపనీ పట్టించుకోరు. నెల తిరిగొచ్చేసరికి ఆ జీతంరాళ్ళుమాత్రం తన చేతిలో పడేసి చెయ్యి దులిపేసుకుంటారు. అంతా తను దిద్ది, యీ సంసారాన్నిలా గుట్టుగా లాక్కొస్తూందిగానీ లేకపోతే యిద్దరాడపిల్లల పెళ్ళిళ్లలా అయ్యేవి? మగపిల్లాడు డిగ్రీ ఏం చదివేవాడు?...'

'ఇందాక నన్నన్నావ్? యిప్పుడు నువ్వు చేసిందేమిటీ? రెండుసార్లు పిలిచినా, పలకనంతగా ఏం ఆలోచిస్తున్నావ్?' అన్న రామశర్మగారి మాటలకి, ఉలిక్కిపడి, ఆలోచనలోంచి తేరుకుంది మీనాక్షి.

'ఆలోచించడానికేంవుందిగానీ, లేవండి భోజనానికి' అంటూ లేచి వంటింటి వైపు వెళ్ళింది మీనాక్షి.

ఆవిడ వెనకే వెళ్ళారు శర్మగారు. భోజనం ముగించి వచ్చి వాలుకుర్చీలో పడుకుని, ఆవాళిటి పేపరు తిరగేయడం ప్రారంభించారు.

'టెలిగ్రామ్!' అన్న కేకకు ఒక్కసారిగా త్రుళ్ళిపడ్డారు శర్మగారు. వంటగది నుండి బయటికి వస్తూన్న మీనాక్షి ఉలిక్కిపడి తలుపును ఆధారం చేసుకుని నిలబడింది.

మనసులోనే దడని అణుచుకుంటూ సంతకంచేసి, టెలిగ్రామ్ తీసుకున్నారు. చదివినంతసేపూ చేతులు వణికాయి. చదవ గానే బరువు దించినట్టుగా తేలిగ్గా నిట్టూర్చారు. అంతవరకూ కొయ్యబారి పోయి నట్టు తలుపుకు జేరబడిపోయిన మీనాక్షి 'ఎక్కడ్నుంచండీ! త్వరగా చెప్పండీ' అంది వణుకుతూన్న కంఠంతో.

'కంగారేమీ లేదే. అబ్బాయిదగ్గ రినుండి. యెల్లుండి వస్తున్నాట్ట !' అన్నారు శర్మ గారు.

'వచ్చేవాడు రాకూడదూ ? టెలిగ్రావ్ కూడా దేనికి ? గుండెల్లో దడపుట్టి చచ్చాను' విసుగుతోపాటూ కోపంకూడా ప్రతిధ్వనించింది ఆమె మాటల్లో.

'క్రిందటిసారి వచ్చినప్పుడు చెప్పాడుకదే వాడు ? ఈసారి వచ్చేముందు తెలుపు తాను. ఆఫీసు కాగితాలు రామచంద్రంగారి దగ్గరినుండి తీసికొచ్చి వుంచితే నేను తీసు కెళతాను. ఎక్కువ శెలవు ఉండదు అందు కని—అని. ఆ కాగితాలేవో మనం తెచ్చి వుంచితే సరి.' దండెంమీది కండువా తీసు కుంటూ అన్నారు శర్మగారు.

'ఎక్కడికి ప్రయాణం?' అడిగింది మీనాక్షి.

'అడిగావూ ? యిక పని అయినట్టే' నవ్వుతూ చెప్పుల్లోకి కాళ్ళు దూర్చారు శర్మగారు.

'అడగకపోతే నాకెలా తెలుస్తుంది? ఎక్కడికెళ్ళేదీ చెప్పారు గనకనా?' నిష్ఠూ రంగా అన్న మీనాక్షి మాటలకు లోలోపల నవ్వొచ్చింది శర్మగారికి.

'అయిందా దెప్పడం ? అయినా యింట్లో ఏం తోస్తుంది చెప్పు? అలా రామచంద్రంగారింటికి వెళ్ళి ఆ కాగితాల సంగతి కనుక్కొస్తాను. తలుపేసుకో.' అంటూ వీధివైపు నడిచారు.

'రేపు కనుక్కోకూడదు కాబోలు ! లేడికి లేచిందే పరుగు' గొణుక్కుంటూ, తలుపు గడియ వేసింది మీనాక్షి.

వొళ్ళు అలసటగా ఉండి, మంచంమీద నడుం వాల్చింది. నిద్రయితే రాలేదుగాని, ఏవో ఆలోచనలు మాత్రం చుట్టుముట్టాయి.

'అమ్మాయి వసుంధర ఏం చేస్తూ వుంటుందో ? అదేమిటోగానీ, ఎప్పుడూ అదే గుర్తుకొస్తుంది. దాని మీదికే మనసు పోతుంది. పిల్లలతో చేసుకోలేక ఏం అవస్థ పడుతూందో ఏమో ! కొంపలో పెద్దదిక్కు వుంది గనకనా? ఒక్కత్తీ అన్నీ దేవు ళ్ళాడాలి పెళ్ళవకముందు ఒక్కపనీ చేతయ్యేదికాదు. అయినా పని కావడానికి ఏనాడైనా దానిచేత చేయిస్తేగా? నడిస్తేనే అరిగిపోతుందేమో అని భయపడే తను యింక పనులేం చేయిస్తుంది? అంత అబ్బు రంగా పెంచినా చివరికి పెళ్ళిచెయ్యక తప్ప లేదుకదా? ఆ పల్లెటూళ్లో వో సినిమాయా, షికారా? ఎప్పుడూ యింట్లో ఎలా పడివుంటోందో? దగ్గిరేకదా? పిల్లల్ని తీసుకుని నెలకోమాటైనా రావే అంతే రాదుగా? పైగా ఆయన ఒప్పుకోరు. నేను లేకపోతే ఆయనకేం తోస్తుంది?— అంటుంది. ఆమాటా నిజమే. చిన్నప్పటి నుండీ యిదే దగ్గరున్నట్టు అసలెక్కడికీ పంపడు వాళ్ళాయన. పంపినా, వొరోజు, రెండ్రోజులు. అంతకుమించి ఉండనివ్వడు. పోనీ, అత్తగారికి యిదంటే ప్రాణం. వో నెల్రోజులు ఉండమని పంపిద్దాం అన్నధ్యాసే ఉండదు అల్లుడికి. అయినా పెద్దవాళ్ల యిష్టాలు చిన్నవాళ్లు తీర్చాలని ఎక్క డుంది ? పోనీ...పంపనందుక్కూడా తనకి బెంగలేదు. అది ఎక్కడున్నా సుఖంగా వుంటేచాలు. అది సుఖపడుతోందని తనకి తోచడంలేదు. మూడొందలు వస్తేమాత్రం ఏం సరిపోతుంది? ఆ చాలీచాలని జీతంతో, ముగ్గురిపిల్లల్ని ఆ సంసారాల్ని నెట్టు కొస్తోందో ! పుట్టింటినుంచి ఏదీ యిచ్చే ఆశలేదు. వచ్చినప్పుడు వోచీర పెట్టడమే తమకి గగనం. ఊరికే చీరలూ సారెలూ ఎక్కడ్నుంచి వస్తాయే? మనకేమైనా ఆస్తులా పాస్తులా ? అంటారాయన ! ఆయనకేం, అంటారు. మరి తనలా దులిపేసుకోలేదే ! ఆడపిల్ల పుట్టింటిమీద ఎంత ఆశ పెట్టుకుంటుంది ? ఉన్నా లేకపోయినా వో చీరైనా పెట్టకపోతే చూచేవాళ్లు ఏమనుకుంటారు? అదేమాట ఆయనతో అంటే — ఏమనుకుంటారేం ? అనుకుంటే అనుకోనీ. మనకి శక్తిలేదు. ఏదో ఉన్నదానిలో కట్నం యిచ్చి పెళ్ళిచేసి, వోయింటిదాన్ని చేశాం. ఎల్లకాలం పెట్టు పోతలు జరపాలంటే మనతో జరిగేపనా? అయినా పెద్దదానికి ఏం పెట్టేస్తున్నాం? పెళ్లయ్యాక పట్టుమని పదిసార్లైనా వచ్చిందా ? ఒకసారైనా జాకెట్టుముక్క పెట్టామా ? అది మెట్టిన కుటుంబం మంచిది గనక ఏమీ అనుకోరు—అంటా రాయన. ఔను, అంటారు. ఆయన మన సంతా పెద్దకూతురిమీదే. అంటే ఆయనకి కోపం వస్తుందిగాని, చక్కా మొగుడూ పెళ్ళాం యిద్దరూ సంపాదిస్తున్నారు. ఇంక వాళ్లకు పెట్టేదేమిటి? ఆమాటే వోసారి తను ఆయనతో అంటే,—చాల్లేవే,యిద్దరూ సంపాదిస్తే మాత్రం? ఆ సంపాదనమీద ఎంతమంది బ్రతకాలో తెలుసా? అత్తా, మామా, యిద్దరు మరుదులు, యిద్దరు ఆడబడుచులు. వీళ్ళు మొగుడూపెళ్లాం. కొడుకూ నీ చిన్నకూతురికేం తక్కువ ? మూడొందలు సంపాదిస్తున్నాడు అల్లుడు. సొంతయిల్లు, రెండెకరాల పొలం చాలదా? దీనికన్నా బాగా జరుగుతోందా సీతకి? — అన్నారు. మాటకదిపితే సీతని వెనకేసుకు రావడం. వసుంధరంటే ప్రేమ లేదాయనికి. తను ఉండిమాత్రం ఏం పెట్టగలుగు తోందీ ? ఈసారైనా దసరాకి రమ్మని వ్రాసినా, యింకా జవాబైనా రాలేదు...' ఆలోచిస్తూనే కునుకు పట్టేసింది మీనాక్షికి.

* * *

'వాడు వస్తాడు, వస్తాడు అంటూ మొన్నంతా కాళ్లరిగేలా ఆ రామచంద్రంగారి యింటిచుట్టూ తిరిగారు కాగితాలకోసం. ఏదీ వాడురాలేదేం? వాడిపని గనక అలా తిరిగి సాధించారు. అదే వసుంధరకొడుక్కి మార్కులు వేయించమంటే, చేతిలో వున్న పనే చెయ్యలేదు.' అక్కసంతా వెళ్ళ గక్కుతూ అంది మీనాక్షి.

'నీకేమన్నా మతిపోయిందేమిటే? వాడు ఏం పని వుండిరాలేక పోయాడో? అయినా నష్టమేముంది ? పోస్టులోనే ఆ కాగితాలు పంపిస్తేసరి. అయినా, మాట్లాడితే చాలు, వసుంధర కొడుకు మార్కులసంగతి తెస్తా వెందుకు? మార్కులు వేయించుకుని పాస యిందీ వో చదువే ? నా కిష్టం ఉండవు అలాంటిపనులు. నా కిష్టంలేని పనిని ఒక్క నాటికి చెయ్యను.' స్పష్టంగా అన్నారు శర్మగారు.

మీనాక్షిముఖం ఎర్రబడిపోయింది. 'ఔను, ఎందుకు చేస్తారు? మీ కిష్టమైతేనే ఏదైనా చేస్తారు. ఆసంగతి మీరే అంటున్నారు. మరి పెద్దమ్మాయి పెళ్ళి విషయంలో నన్నెందు కంటారు? నీ బలవంతం మీదే పెళ్ళి జరిగింది, లేకపోతే అంతమందికి ఆ యింటికి దాన్ని యిచ్చేవాణ్ణా? అ రెందుకు?' నిలదీసి ప్రశ్నించింది.

ఒక క్షణం ఆశ్చర్యంగా చూచా వైపు శర్మగారు. ఆవిడలా ప్రశ్ని కోలేదాయన.

'వాళ్ళ [illegible]తెలిసె సదావిది మీనాక్షి

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సాతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
DOL-327 TEL

ముఖ్య ప్రకటన
ర్యుమటాయిల్
కీళ్లనొప్పులు, వెన్నునొప్పులు, నడుమునొప్పులు నరముల నొప్పులు, వాతశూలము, మొదలగు వివిధరకములైన శారీర బాధలను అతి శీఘ్రముగా నివారణ చేయు పశ్చాత్తాపియమైన ఆయుర్వేద తైలము. పైపూతకు మాత్రమే.
ఇప్పుడు మద్రాసులోని ఆంగ్లవైద్యులచే నమ్మకముగా వాడబడుచున్నది
100 ml: రు 10. తపాలాఖర్చులు అదనం.
ARUDRA INDUSTRIES
2/1, 4th Street, Sourashtra Nagar,
MADRAS-24

ఆటోమేటిక్ 50 షాట్సు
జర్మన్ నమూనా రివాల్వరు

లైసెన్సు అక్కరలేదు. లైసెన్సు అక్కరలేని ఈ ఆటోమేటిక్ 50 షాట్సు పిస్టల్ మీకు రక్షణ ఇస్తుంది మీరు దొంగలనుండి, మృగములనుంచి మిమ్ము రక్షించుకోవచ్చును. ప్రయాణం, డావా వగైరాలకు ఉపయోగం ఇది ఆటోమేటిక్, పెద్దశబ్దం, విస్పుమ ధర రు. 25. వి.పి.పి. చార్జీ రు 3.50 ఫ్రీ ఉచితం. అదనం ప్రతి 100 కి లెదర్ కేసు రు. 5/-.
PARKER AGENCIES (WAR-
Post Box No. 1

మమత-మనుగడ

సమాధానం యిచ్చేశక్తి నాకు లేదు. కాని సీత పెళ్లి విషయంలో ఎవరికెంత పాత్ర వుందో నీ అంతరాత్మకి తెలుసు.' మెల్లగా అన్న ఆయన మాటలకు మీనాక్షి ఏమీ మాట్లాడలేదు. మనసంతా ఉడికిపోతోంది.

మళ్లీ శర్మగారే అన్నారు. 'పోనీ. జరిగిపోయిన సీత పెళ్లి సంగతి యిప్పుడెందుకు? ఏదో అది హాయిగానే ఉంది, ఆ మంచి మనుష్యుల మధ్య. మనం దాన్ని గురించి అనుకుని బాధపడ్డం దేనికి?'

'అంతే, అంతే. అలా అనక యింకేమంటారులెండి.' గొణిగింది మీనాక్షి.

'మీనాక్షీ!' అంటూ పక్కింటి సుందరమ్మ పిలవడం, మీనాక్షి వెళ్లడంతో, ఆ సంభాషణ ముగిసినా, శర్మగారి మనసు మాత్రం వికలమైంది. ఆరోజంతా ఏమిటోగా అయిపోయింది. స్కూల్లో పాఠాలు కూడా సరిగా చెప్పలేక పోయారు. దానికి తోడు ఆ రాత్రి మీనాక్షి చెప్పిన విషయం—

'ఏమండీ! వసుంధర ఉత్తరం రాసింది. అర్జంటుగా వో వంద పంపమంది' మెల్లగా అంది మీనాక్షి. మంచంమీద అటు తిరిగి పడుకున్న శర్మగారు యిటువైపుకు తిరిగారు. కానీ ఏవిధమైన సమాధానం రాలేదాయన నోటి నుండి.

ఆయన ప్రక్కనే కూర్చుని, ఆయన ముఖంలోకి చూస్తున్న మీనాక్షి ముఖంలో నిరాశ అలుముకుంది.

'ఏం పని బడిందో రాయలేదు. ఏదో ముఖ్యమైన పని లేనిదే వ్రాయదు.' మళ్లీ అంది మీనాక్షి. శర్మగారు వింటూనే ఉన్నారు. ఆయన మెదడు ఆలోచిస్తూనే వుంది. మనసు మాత్రం మూగవోయి మౌనంగా ఉండిపోయింది.

'ఎలాగో వోలాగ సర్దాలిమరి. ఏమంటారు? సమాధానం ఆశిస్తోంది మీనాక్షి ప్రశ్న.

ఒక క్షణం ఆగి అన్నారు శర్మగారు.

'ఏమంటాను? ఏమంటానో నీకు తెలియదా?'

'అలా అంటే ఎలాగండీ? నిజమే. మన దగ్గర డబ్బు లేదు. అలా అని ఊరుకుంటే ఎలా? కొంచెం దాని పరిస్థితీ గమనించాలిగా?' ఆయన కళ్లల్లోకి చూస్తూ అన్న మీనాక్షిని అలాగే చూస్తూ, 'చూడు మీనాక్షీ! దాని పరిస్థితి అంటున్నావు. మరి మన పరిస్థితి ఎవరు చూస్తారు? ఉన్నఫళంగా వందరూపాయలు తెమ్మంటే ఎక్కడ్నుంచి తేను? బేంక్‌లో ఉన్నాయిగనకనా? ఎవడి కాళ్లు పట్టుకోను? పట్టుకున్నా యిస్తారని నమ్మకమేమిటి? అయినా ఏం చూసి అప్పిస్తారు? యిల్లా? వాకిలా? ఆక్కడికీ అప్పులకేం తక్కువలేవు. అవి తీర్చలేకే సతమతమవుతున్నాను.' అన్నారు శర్మగారు.

'ఇంతకీ డబ్బు పంపలేనంటారు. అంతేగా? వో మాటడుగుతాను, కోపం తెచ్చుకోరుగా? ఇదే అవసం సీతకి వస్తే, యింత నిర్లక్ష్యంగా వూరుకునేవారా మీరు?' మెల్లగా అన్నా, మీనాక్షి మాటల్లో వున్న వాడి గమనించకపోలేదు శర్మగారు.

'మంచి ప్రశ్న వేశావు. మీనాక్షీ! యినేళ్ల నుండీ నన్నర్థం చేసుకున్నదిదేనా? సీత ఒకటీ వసుంధరొకటీనా నాకు? నువ్వే చెప్పు నన్నేంచెయ్యమంటావో' దీనంగా అంటున్న భర్తను చూచి జాలిపడలేదు. మీనాక్షి.

'ఇదేనా మీరిచ్చే సమాధానం? సరే. మీరైతే తేలిగ్గా తీసిపారేయగలరేమోగాని, నేనలా ఉండలేను. ఇవిగో యీ గాజులు తీసికెళ్లి తాకట్టుపెట్టి, డబ్బు తీసుకురండి' అంటూ చేతికున్న గాజుల జత తీసి ఆయనకందించింది.

ఏమీ చెప్పలేని స్థితిలో ఉండిపోయారు శర్మగారు.

చేతిలో గాజులు! ఎదురుగా భార్య! భార్య కళ్లల్లో పేరుకున్న కన్నీరు!

శర్మగారి మనసు కరిగి లోలోపలే నీరైపోయింది.

'చూడు మీనాక్షీ! యివి నీదగ్గరే వుంచు.' అంటూ ఆమె చేతులకు గాజులు తొడిగేశారు.

'అయితే యివి తాకట్టు పెట్టడం కూడా మీకిష్టం లేదన్నమాట! సరే, సరే మీ యిష్టం. మీ మాటకు ఎదురుచెప్పే సాహసం నాకెక్కడిది?' కటువుగా అని, బుగ్గల మీదకు జారుతూన్న కన్నీటికి, ఆనకట్టగా కొంగు కప్పుకొంది మీనాక్షి.

రెండునిముషాల భయంకర మౌనాన్ని చీలుస్తూ, 'మీనాక్షీ! పదకొండవుతోంది టైము. పడుకో. డబ్బు సంగతి రేపు చూస్తాను.' అంటూ మెడవరకూ దుప్పటి బిగించారు శర్మగారు.

మమత-మనుగడ

ఒక్కసారి ఆనందం ఉప్పొంగిపోగా, కన్నీరు తుడుచుకుని భర్త వంక తృప్తిగా చూచి, మేనువాల్చింది మీనాక్షి.

ఆ మర్నాడు స్కూలు వదలగానే, హెడ్మాస్టరుగారి రూమ్‌కి వెళ్లారు శర్మగారు. అయిదు నిముషాలు ఆ మాటా యీ మాటా మాట్లాడి, అసలు సంగతి ఎత్తారు. హెడ్మాస్టరు జాలిగా, 'ఏమీ అనుకోకండి. మా అబ్బాయికి అవసరం వస్తే రెండొందలు నిన్ననే మనియార్డరు కట్టాను. అడిగినందుకు నా దగ్గర లేకపోయింది.' అన్నారు.

నిరాశకు ఆశ్రయం యివ్వడం శర్మగారికి అలవాటే గనుక మామూలుగానే సెలవు తీసుకుని బయటపడ్డారు.

రోడ్డు మీద నడుస్తున్నారేగాని ఆయన మెదడుని ఆలోచనలు దొలిచేస్తున్నాయి.

'ఏం జీవితం యిది? ఇదీ వో బ్రతుకేనా ? దేవుడిలాంటి నిక్కృష్టపు జీవిని ఎందుకు పుట్టిస్తాడు? ఈ నలభై ఏళ్ల జీవితంలో ఏనాడైనా తను ఆనందంగా గడిపిన రోజుందా? ఏమో, గుర్తు రావడం లేదు. తనకి తల్లి ఎలా వుంటుందో తెలియదు. అమ్మ ఒడిలో హాయిగా నిద్రించడానికి నోచుకోలేదు తను. అమ్మ గుండెల్లోని మాధుర్యాన్ని చవిచూడలేదు. నాన్న ఉన్న ఆస్తంతా జూదంలో వోడి, దిక్కు లేకుండా నడివీధిలో తనని నిలబెట్టి, తన దారిన తాను పైలోకానికి వెళ్లిపోయాడు. మామయ్య మాటల్లో కాఠిన్యం ఉన్నా, మనసులోని మమత తనకి తెలుసు. అందుకే తనని యింతవాణ్ణిచేసి, వో దారంటూ చూపించాడు. ఈ బడిపంతులు ఉద్యోగం, జీవితానికి వెలుగు నివ్వలేకపోతున్నా, మనసుని మాత్రం ఆనందంతో నింపు...ది. తను జీవితంలో ఏదైనా సాధిం... అనుకుంటే, అది యీ ఉద్యోగ...షయంలోనే. ఈ ఉద్యోగంలో తప్ప, ...షికి యింత ఆనందం యింకెక్కడ ...రుకుతుంది? పసిపాపల ఆట పాటల్ని ...గలిగే అదృష్టం ఎంతవారికి కలుగు...? 'మాస్టారూ !' అన్న పిల్లల ... ఎంత మాధుర్యం ఉంది! ఆ పసి ...సుల్లోని దేవుడిముందు తామెంత? ...కి నేర్పేదేమిటి? వారిలో వున్న మెరుగులు దిద్దడం తప్ప ?

చాలు, తన జీవితానికీ ఆనందం చాలు. పంతుళ్ల జీవితాలకు, పిల్లలు పెట్టే నమస్కారాలు తప్ప యింకేవీ ఉండవు అంటుంది మీనాక్షి. కాని, ఆ నమస్కారాలలోని విలువ మీనాక్షికేం తెలుసు ? ఎంత గౌరవం వాటిలో ? ఎంత మమత ? ఎంత ఆప్యాయత ? చాలు...చాలు. అది చాలు తనకి. ఈ ఉద్యోగమే లేకపోతే ఏమైపోయేవాడో తను. ఈ బ్రతుకు గతుకుల్లో పడి ఏనాడో నలిగిపోయేవాడు.'...ఆలోచిస్తున్న శర్మగారు, రామనాథంగారిల్లు రావడం గమనించి, అటు వైపు అడుగులు వేసారు. 'ఏదో సిగ్గుగా, నామోషీగా వుంది తను వచ్చిన పని తలుచుకుంటే. రామనాథంతో తన పరిచయం యీనాటిది కాదు. చిన్నప్పుడు యిద్దరూ ఒకే బడిలో చదువుకున్నారు. ఒకరికొకరు ప్రాణంగా బ్రతికారు. అందుకనే అతని దగ్గర తనకి చనువెక్కువ.' ఆలోచనలకి బ్రేక్ పడింది.

'ఏరా! యీ మధ్యసలు కనపడ్డం మానేసావ్!' వరండాలో కుర్చీలో కూర్చున్న రామనాథంగారు పలకరించారు.

'ఏదీ, తీరుబడి దొరకడంలేదు,' అంటూ ప్రక్కనున్న కుర్చీలో కూర్చుంటూ, 'నువ్వూ బొత్తిగా కనపడ్డం మానేశావ్' అన్నారు.

'ఇదిగో, పొలం తగాదా తీరనేలేదు. ఎటూ తేలకుండా ఉండిపోయింది. ఆ గొడవల్లో అసలు ఏ మాత్రం నాకు ఖాళీ ఉండడంలేదు.' కళ్లజోడు సవరించుకుంటూ అన్నారు రామనాథంగారు.

'ఎలా చదువుతున్నాడు సూర్యం ? హైస్కూలు విడిచిపోగానే యీ మాస్టార్ని మరిచిపోయాడా ఏమిటీ, వాడూ కనిపించడం మానేసాడు' చెట్ల మీద అరుస్తున్న పక్షుల్ని చూస్తూ అంటున్నారు శర్మగారు.

'వాడు యింట్లో ఒక్కక్షణం ఉండడు. ఎల్లుండి ఎక్స్‌కర్షన్ వెళతారట. ఆ హడావిడిలో అసలు కళ్లకే కనబడ్డంలేదు.' రామనాథంగారి మాట పూర్తవకముందే సూర్యం వచ్చాడు 'నమస్కారం మాస్టారూ!'అంటూ.

'ఏవోయ్! కాలేజీలో చేరాక పను లెక్కువయినట్టున్నాయే' నవ్వుతూ అడిగారు శర్మగారు.

'ఏం చెప్పాలో తెలియక చిన్నగా నవ్వాడు సూర్యం.

తల్లి పిలుపుతో లోపలికి వెళ్లాడు సూర్యం. చల్లకొచ్చి ముంత దాచడమెందుకని, డబ్బు సంగతి ప్రస్తావించారు శర్మగారు.

'ఏవీ అనుకోకురా శర్మా! సూర్యం నిన్ననే వంద తీసుకున్నాడు. పొలం తగాదాలో బాగా ఖర్చయిపోయింది. సమయానికి దగ్గర లేకుండాపోయింది' నొచ్చుకుంటూ అన్నారు రామనాథంగారు.

'ఫరవాలేదు లేరా ! నీ దగ్గర లేనప్పుడేం చేస్తావ్? సరే వస్తాను మరి' అంటూ బరువుగా సాగిపోయారు శర్మగారు.

అంతా అయోమయంగా వుందాయనికి. ఎటూ పాలుపోవడంలేదు. 'తను చేతనయినంతవరకూ ప్రయత్నించాడు. అంతకన్నా తను మాత్రం ఏం చేయగలడు? డబ్బు దొరకలేదు. మీనాక్షికి ఏం సమాధానం చెప్పాలి? పోనీ వో రోజు ఆగినా దొరుకుతుందన్న ఆశ లేదు. వసుంధర మాత్రం, అవసరంలేనిది ఎందుకు వ్రాస్తుంది ? మీనాక్షి దృష్టిలో తను వో అసమర్థుడు. అసలు తనకు డబ్బు తేవడం యిష్టం లేదనుకుంటుంది. ఎవరినీ అడిగి వుండడనీ, ఏ ప్రయత్నమూ చేసి ఉండడనీ అనుకుంటుంది. నిజం చెప్పినా నమ్మదు. గాజులు తాకట్టు పెట్టమంటుంది. అవి యిక యింటికి రావు. హు! తను ఎందుకూ పనికిరానివాడు. లోకంలో తనలాంటివాడు బ్రతకడం అనవసరం......'

'మాస్టారూ!'

వెనక్కు చూశారు శర్మగారు. సూర్యం!! ఆయాసపడుతున్నాడు. 'మీరీపాటికి యింటివరకూ వెళ్లిపోయి వుంటారనుకున్నాను. మాస్టారూ! ఇదిగో వంద రూపాయలు' అంటూ ఫేంటు జేబులోంచి నోట్లు తీసాడు.

ఆశ్చర్యంతో మతి పోయింది శర్మగారికి.

'ఏమిటి మాస్టారూ! అలా చూస్తున్నారు? నా కెలా తెలిసిందనా? నాన్నని అడుగుతూంటే విన్నాను. తీసుకోండి మాస్టారూ ! ఎక్స్‌కర్షన్‌కి యింకోసారి వెళ్లొచ్చు. మీకు అవసరం కదా! తీసుకోండి' గబ గబా అంటున్న సూర్యం కళ్లల్లోకి అలాగే చూస్తూ ఉండిపోయారు శర్మగారు, ఆ శిష్యుడి మనసులోని మంచితనాన్నీ,

మమతనీ కొలవడానికి ప్రయత్నిస్తూ.

'ఏమిటి మాస్టారూ! నా దగ్గర తీసుకో కూడదా? మీరుగాని తీసుకోకపోతే నా మీద ఒట్టు' చిన్నపిల్లాడిలా అన్నాడు సూర్యం.

కళ్లతోనే కృతజ్ఞత తెలుపుతూ, మౌనంగా డబ్బు అందుకున్నారు శర్మగారు.

'వస్తాను మాస్టారూ !' తృప్తిగా చిరునవ్వు నవ్వుతూ వెనక్కు వెళ్లిపోతున్న సూర్యాన్ని చూస్తూ కన్నీటిని తుడుచుకున్నారు శర్మగారు.

* * *

'ఏమండీ డబ్బు దొరికిందా?' యింట్లో అడుగుపెడుతూనే అడిగింది మీనాక్షి.

'ఆ!' ముక్తసరిగా జవాబిచ్చి లోపలికి నడిచారు శర్మగారు. మీనాక్షి మనసు తృప్తితో నిండిపోయింది. శర్మగారికిమాత్రం ఒక ప్రక్క ఆనందం మరోప్రక్క విచారం. తన గురించి ఎక్స్‌కర్షన్ మానుకుని డబ్బుయిచ్చిన సూర్యాన్ని తలుచుకుంటే ఆనందం, గర్వం, మరోప్రక్క అతని ఆనందాన్ని చెడగొట్టేడేమో తను, అన్న భయం, విచారం.

ఈ ఆలోచనలతోనే ఆ రాత్రి పదిన్నరైనా నిద్ర పట్టలేదాయనికి. తలుపు చప్పుడయ్యేసరికి లేచివెళ్లి గడియ తీసారు.

'అరే! వసుంధరా! రామ్మా! ఏమిటమ్మా పిల్లలో రాత్రిపూట ప్రయాణం పెట్టుకున్నావ్!' అన్నారు కూతుర్ని చూచి.

'ఆయన కేంప్ వెళ్లవలసి వచ్చింది. గవర్నమెంట్ టి. ఎ. తరవాత యిస్తారుగాని, ముందు ప్రయాణానికి డబ్బు అవసరం వచ్చి మీకు వ్రాసాను. కాని వాళ్ల ఫ్రెండ్ సర్దాడులెండి. ఆయ నొచ్చేవరకూ వుండొచ్చని వెంటనే వచ్చేశాను.' అంటూ సూట్‌కేసు లోపల పెట్టింది, బెడ్డింగు లోపలకు తీసుకురమ్మని రిక్షావాడికి డబ్బు లిచ్చేసి పంపించేసింది వసుంధర. 'వెధవ రైలు. గంటలేటు' విసుక్కుంటూ అంది.

నిద్రపోతున్న చిన్నపిల్లను శర్మగారు తీసుకుని మంచంమీద పడుకోబెట్టారు. అది లేచిపోయి ఏడుపు ప్రారంభించేసరికి, మీనాక్షి మేలుకుంది.

కూతుర్ని చూసుకున్న సంతోషం అంతా యింతా కాదు. తెల్లవార్లూ నిద్రలేకుండా, కూతుర్ని నిద్రపోనివ్వకుండా ఏవో కబుర్లు చెబుతూనే వుంది మీనాక్షి.

శర్మగారికి మనసు తేలికపడగా, సుఖంగా నిద్రపోయారు.

మర్నాడు స్కూలుకు వెళ్లేముందు 'మీనాక్షి! పెట్లోవుంది డబ్బు యివ్వు. సూర్యానికి యిచ్చేసి వస్తాను.' అన్నారు.

'మతిగాని పోయిందేవిటండీ ? పిల్ల యింటికివస్తే, ఏ ముచ్చటా జరిపించడానికి లేకుండా డబ్బు యిచ్చేసి వస్తారా ? రెండు రోజుల్లో పండగకూడానూ !' అన్న మీనాక్షి మాటలకి ఏమనాలో అర్థంకాలేదు శర్మగారికి.

'మీనాక్షీ! ఆ డబ్బు ఎక్కడిదను కున్నావ్ ? సూర్యం ఎక్స్‌కర్షన్ మానుకుని మన అవసరాని కిచ్చాడు. మనకవి యిప్పుడు అవసరం కాదుగా? యిచ్చేస్తే అతని పనన్నా జరుగుతుంది.' అన్నారు.

'బావుందండీ! మనకి డబ్బిచ్చి తనుఆశ్తే ఉండిపోతా డేవిటండీ! ఈ పాటికి ఎక్కడో తెచ్చుకునే వుంటాడు. ఎలాగూ తెచ్చారు గనక నామాట వినండి' అంటూ లోపలికి వెళ్లిపోయిన మీనాక్షిని చూస్తూ వుండిపోయారు శర్మగారు. ఔను. యింకేం చేయగలరు ? భార్య మనసులోని కూతురిపట్ల మమతనిచూచి మెచ్చుకుంటారా ? సంకుచి

చర్మం మీద రోమాలు... ఎంత రోతగా వుంటాయి?

పెద్ద సమస్యే. రేజర్లతో గీస్తే ఆరోజుకారోజు రెట్టింపు పెరుగుతాయి. ఆ బాపతు క్రీములూ, సబ్బులూ వాడితే పైపైనే పోతాయి కాని మూలంనుంచి పోవు. అంతే ఉపయోగం సున్నా. మళ్ళీ యధారీతే.

కాని, ఇప్పుడు రోమాలను మొదళ్ళనుంచి నిర్మూలించడానికి ఒక క్రొత్త శాస్త్రీయకరమైనది—ల్యూర్ కోల్డ్ వాక్స హెయిర్ రిమూవర్

ల్యూర్ కోల్డ్ వాక్స రోమాలను మూలంనుంచి నిర్మూలిస్తుంది. వాడగా వాడగా అసలు రోమాలు రావడమే సన్నబడిపోతుంది.

రోమాలను నిర్మూలించి, శుభ్రమైన, అందమైన చర్మాన్నిస్తుంది—ల్యూర్ కోల్డ్ వాక్స హెయిర్ రిమూవర్.

డిస్ట్రిబ్యూటర్లు, దక్షిణ భారతంలో:
టి. వి. కృష్ణమాచారి అండ్ కంపెని

దీర్ఘ రోగులకు
ఉత్తమ వైద్యము

నపుంసకత్వము, శక్తి నష్టము, హస్తప్రయోగము, అసంతృప్తి, ఉబ్బసము (దమ్ము), బోద కాళ్ళు, చెవుడు, కడుపు నొప్పి కుష్ఠు, బొల్లి, చర్మ వ్యాధులకు పోస్టలు ద్వారా కూడా వైద్యము చేయబడును.

శ్రీ బాలాజీ వైద్యశాల,
డా॥ పి. కుమారస్వామి దేవర,
ట్రావెలర్స్ బంగళా రోడ్, తెనాలి.

పండిత్ డి. గోపాలాచార్యులవారి
అరుణా
స్త్రీల ఆరోగ్య సౌభాగ్యానికి
1898 నుండి ప్రసిద్ధిగాంచినది
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేట్ లిమిటెడ్
100, జీ.ఎన్. రోడ్, మదరాసు-17.

35 సం॥ అనుభవం
వరి బీజము బుడ్డలు బీజకుట్టు మొదలగు వ్యాధులకు ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
వివరములకు:
రే అండ్ కో ఆసుపత్రి
గౌలిగూడ నయి బస్ డిపో ఎదురుగ,
రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆ.ప్ర.
ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544.

వాయుదూతలా 3 BAND ట్రాన్సిస్టర్
వాయుదూతలా ట్రాన్సిస్టర్ 3 బాండ్స్ ఆల్ వర్ల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ ధర రూ. 165 వెలపలి రు. 5/- చార్జీలు వాయుదూతలా అన్ని ప్రాంతములకు పంపగలము.
PRICE-165/-

AGENCIES
AMLA NAGAR
ELHI-7

మమత-మనుగడ

తత్వాన్ని చూచి నవ్వుకుంటారా? బొమ్మకి చలనం వచ్చినట్లు భారంగా నడిచారు బయటికి.

ఆయన వాలకంచూచి కాబోలు ఓ శిష్యుడు 'మాస్టారూ! అలా ఉన్నారేం? లేవండి' అన్నాడు, స్కూలువదిలి పిల్లలందరూ క్లాసువదలి వెళ్లిపోయినా, కుర్చీలోంచి లేవని శర్మగారిని చూచి.

ఏదో ఆలోచిస్తున్న ఆయన ఉలిక్కిపడి, చుట్టూ కలయజూచి మెల్లగా లేచారు. 'వీను ఎందుకిలా ఉన్నాడు తను? ఏమో.. తన బ్రతుకింతే...' నిట్టూర్చి నడక సాగించారు శర్మగారు.

పెట్టెలోని వందరూపాయలకు ప్రతిగా, వసుంధరకి కొత్త చీరా, పిల్లలకి కొత్త బట్టలూ, కుట్టించి, పండగరోజు వాళ్ళచేత కట్టించి, సంతోషించింది మీనాక్షి.

'డబ్బు లేనప్పుడివన్నీ యెందుకమ్మా' అన్న కూతురి మాటలకు వెంటనే, 'డబ్బు లేదని మానతామటే. ఒకప్పుడు ఉందా! రేపు వస్తుందా? ఏదో ఉన్నదానితోనే నా తృప్తి.' అంటూ సన్నగా మందలించింది వసుంధరని, మీనాక్షి.

ఆ మాటలు ప్రక్కగదిలో పేపరు చదవడానికి ప్రయత్నిస్తున్న శర్మగారికి, ఓ గంట క్రితమే పండక్కి పుట్టింటికొచ్చిన సీతకీ వినబడుతూనే వున్నాయి.

తండ్రి ముఖంలోకి చూచింది సీత. తన వాడినముఖాన్ని పేపరువెనుక దాచుకున్నారు శర్మగారు. తండ్రి మనసు, ఆయనపడే బాధ సీతకి తెలుసు. సీత ఏదో ఆలోచనలో పడింది. అంతలోనే ఏదో నిర్ణయించుకున్న దానిలా, తన పెట్టెతెరచి పర్సు తీసింది. అదంతా గమనిస్తున్న శర్మగారికి ఏమీఅర్థంగాక, మళ్ళీ పేపరువైపు దృష్టి మరలించారు.

'నాన్నా!' పిలిచింది సీత.

ఏమిటీ? అన్నట్లు చూచారు శర్మగారు.

'మర్చిపోయాను నాన్నా! చీరకొనుక్కోమని ఆయన డబ్బిచ్చారు. నేను బజారుకి వెళ్ళాలంటే బాబుతో కుదరదు. మీకు నచ్చిన దేదైనా సరే తీసుకురండి.' యాభై రూపాయలు అందిస్తూ అంది సీత.

'చీరలినంగతి నాకేం తెలుసమ్మా' అన్నారు మెల్లగా శర్మగారు.

'ఫరవాలేదు. మీకు నచ్చిం దేదైనాసరే. పండగపూట చీరలేకుండా ఎలా?' అన్న సీతకు యింకేమీ చెప్పలేక, డబ్బు తీసుకుని బయలుదేరారు.

ఆయన తిరిగి వచ్చేసరికి యిల్లంతా నిశ్శబ్దంగా ఉంది. వసుంధర పిల్లల్ని తీసుకుని, ప్రక్క వీధిలోవున్న వాళ్ళ ఆడబడుచుగారింటికి వెళ్ళింది. మీనాక్షి వంటింట్లో పని చేసుకుంటోంది. సీత కొడుక్కి డ్రస్ చేస్తోంది.

'ఇదుగో సీతా! నాకు నచ్చిందేదో తెచ్చాను. నలభై ఎనిమిది. ఎలావుందో చూడు.' అంటూ పేకెట్ అందించారు.

మీనాక్షి ఆమాటలు వింది. తల పంకించింది కూడాను. ఈ యిద్దరూ ఆవిషయం గమనించలేదు.

'చాలా బాగుందినాన్నా.' అంటూ చీరను పరీక్షించింది సీత.

శర్మగారు బాత్‌రూమ్‌వైపు వెళ్ళారు. సీత వంటింట్లోకి వెళ్లింది.

'అమ్మా! నాన్న నాకు చీరకొని తెచ్చారు. ఎలావుంది?' అంది తల్లితో.

'తెస్తారని నాకు ముందే తెలుసు. అందుకనే నేను వసుంధర ఒక్కత్తికే కొన్నాను. ఆయనకు నచ్చింది నీకు తెచ్చారు. పైగా వసుంధరకి యిప్పుడు చీరెందుకు అని విసుక్కున్నారు.' నిష్ఠూరంగాఅన్న తల్లి మాటలకు నిశ్చేష్టురాలయింది సీత. మెల్లగా బయటికి రాబోతూ గదిలో నిలబడి తననే చూస్తున్న తండ్రిని చూడగానే దుఃఖం కట్టలు త్రెంచుకుంది. చేతిలోని చీర క్రింద పడిపోయింది.

అబద్ధం ఎందుకు చెప్పావ్ అన్నట్లున్నాయి శర్మగారి చూపులు.

'నాన్నా!' అంటూ తండ్రి చేతుల్లో వాలిపోయింది సీత 'నాన్నా! వసుంధరకి చీర కొని, నాకు కొనలేక పోయినందుకు అమ్మ బాధపడుతుందని అలా చేసాను. కాని నిన్ను బాధపెట్టవలసి వస్తుందనుకోలేదు' వెక్కుతూ అంది సీత. సీత తలనిమురుతూ ఉండిపోయారు శర్మగారు. కూతురి మనసును గ్రహించిన ఆయన మనసు ఆర్ద్రమయింది. వెచ్చని ఆనందభాష్పాలు సీత తలను తడిపివేసాయి.